ఆ అమ్మాయి నా ఎదురు సీట్లోకి వచ్చి కూర్చుని వుండకపోతే, నా ఆలోచనలు వేరే రకంగా వుండి వుండేవి. నేను ప్రయాణమవుతుండగా ఇంటి దగ్గర నా మనవడి ఏడుపు, వాడిని సముదాయించటానికి నా కూతురు పడిన అవస్థల గురించి సాగుతున్న నా ఆలోచనలకు అంతరాయం కలిగింది ఆ అమ్మాయి రాకతో.

ఒక్కసారి చూస్తే చాలు, మళ్లీ మళ్ళీ..మళ్లీ ఆ ముఖారవిందాన్ని చూడాలనిపించేటట్లు..ఏదో ప్రత్యేక ఆకర్షణ. అంతకుమించి మిసమిసలాడే శరీర కాంతికి మరింత శోభ చేకూరుస్తున్నట్లు చామంతి రంగులో పల్చని చీరె. అదే రంగు బ్లౌజు. మరీ పెద్దది కాకుండా, చిన్నదీ కాకుండా గుండ్రంగా, తీర్చిదిద్దినట్లు పెట్టుకున్న బొట్టు. వెరసి ఆ కట్టూ, బొట్టూ ఏ మగాడ్నయినా కొంచెం సేపయినా కట్టిపడేసేటట్లే వున్నయ్యని చెప్పక తప్పదు. మొత్తం మీద ఆమె ముఖంలో అనిర్వచనీయమైన ప్రసన్నత కనిపిస్తున్నదని చెప్పవచ్చు.

నిజానికి నా వయసు వ్యక్తి ఓ అమ్మాయి అందచందాల గురించి ఇంత నిశితంగా పరికించి చూడవలసింది కాదు. మనసుకు వయసు అడ్డం వస్తున్నది మరి. బహూశా మగవాడ్ని కాబట్టి ఈ రకమైన సమర్థింపేమో! అని కూడా అనిపించింది. నా ఆలోచనలకు నేనే నవ్వుకున్నాను. వద్దనుకుంటూనే పదే పదే ఆ అమ్మాయి అందాల్ని పరికించి చూడసాగేను.

ఓ విషయం ఏమిటంటే, ఇప్పటివరకు చెప్పిన ఆ అందాల సుందరితో పోల్చుకుంటే మా ఇద్దరి మధ్య వయసు అంతరం ఎక్కువే కానీ..నేనేం వయోవృద్ధుడ్ని మాత్రం కాదు.

రైలంతా చాలా వరకు ఖాళీగానే వున్నట్లుంది. మా బోగీలో అయితే మరీ తక్కువ మంది వున్నారు. అంతా కలిపి అయిదారుగురి కంటే లేరేమో! ఓ పక్క కిటికీ వైపు నేను కూర్చున్నాను. నాకు ఎదురుగా ఆ అమ్మాయి. రెండోపక్కన ఒక్కరే కూర్చునే సీట్లో ఓ ఆడమనిషి. ప్లాట్‌ఫారం పైన కూడా జనం అంతంత మాత్రంగానే వున్నారు.

''ఏ ఊరు వెళ్లాలమ్మా'' కాలక్షేపం కంటే కూడా అంత అందమైన మనిషి గొంతు ఎలా వుంటుందోనన్న కుతూహలంతో అడిగేను.

సమాధానం చెప్పిందామె చిరునవ్వుతో. పదే పదే చూడాలన్న అందంతోపాటు, అదే పనిగా వినాలనిపించేటంత మధురంగా వున్నదామె మాట.

## మనసు చూడతరమా..?

అప్రయత్నంగా నా చూపు ప్లాట్‌ఫారంపైకి మళ్లింది. సూటు, బూటు వేసుకుని, బ్రీఫ్‌కేస్ చేత పుచ్చుకుని నిల్చున్న వ్యక్తి కనిపించాడు. కిటిలోగుండా, నా ఎదురుగా కూర్చున్న అమ్మాయిని తదేకంగా చూస్తున్నాడు. సిగరెట్ పొగని నాజూగ్గా పీలుస్తూ, కళ్లతో ఆమె అందాల్ని కొరుక్కు తింటున్నాడు.

అతగాడ్ని అలా చూసిన నాకు ఎక్కడలేని ఉక్రోషం పుట్టుకొచ్చింది. ఒంటరిగా ఆడపిల్ల కంటపడితే చాలు, సభ్యత, సంస్కారం మరచిపోయి కళ్లప్పగించేస్తారు. నాకు తెలీకుండానే పళ్లు బిగుసుకున్నాయ్. గుప్పెళ్లు కూడా బిసుగుకోబోయినై. నిజం చెప్పాలంటే గురివిందనైపోయాను ఆ నిమిషంలో. అతగాడు ఎక్కవలసింది కూడా ఇదే రైలయితే, మా పెట్టెలోనే ఎక్కేయడం ఖాయం అనుకున్నాను. రైలు కూత వేసింది. చిన్న కుదుపుతో కదిలింది. అనుకున్నంతా అయింది. అతగాడు వచ్చి నా పక్కనే కూర్చున్నాడు.

ఆమె వివాహితా, కాదా అనే సందేహం కలిగిన వెంటనే ఆమె మెడవంక, కాళ్ల వంకా చూశాను. నా సందేహానికి సమాధానం దొరికింది. ఆమెకి పెళ్లయిపోయిందని అర్థమయింది.

**అడల్ట్స్ ఓన్లీ!**

నా పక్కన కూర్చున్న వ్యక్తి బ్రీఫ్‌కేస్‌ని కొంచెం పక్కకి నెట్టి, తను సర్దుకుని కూర్చున్నాడు. చొక్కా గుండీ ఒకటి విప్పి కొంచెం వెనక్కు లాక్కున్నాడు. క్రీగంట అతడి వైపు చూశాను. సరిగ్గా ఆ క్షణంలో అతగాడి చూపు ఆమె పయ్యెదపై కదలాడుతున్నది. ఆమె కిటికీలోంచి బయటకు చూస్తూ కూర్చున్నది. రైలు వేగంగా సాగిపోతున్నది.

''మీరు ఎక్కడి దాకా'' నా వంక చూస్తూ అడిగాడతడు చెప్పేను ముక్తసరిగా. ఆమెతో మాటలు కలపటానికి నాందీగా నాతో మాట్లాడాడనిపించింది. గతంలో ఇలాంటి అనుభవాలెన్నో కదా?


నా అంచనా తప్పు కాలేదు. నన్నడిగిన ప్రశ్ననే ఆమెని కూడా అడిగేడు.

పమిట సర్దుకుంటూ బదులిచ్చిందా అమ్మాయి.

''మీరెక్కడి దాకా'' నా గొంతులో కోపం ఎందుకు పలికిందో నాకే తెలీలేదు.

''అందరం ఒకే చోటకే లేండి'' అని నవ్వేడు తను.

నేను మాత్రం కావాలనే నవ్వలేదు. అంతేకాదు ఆ అమ్మాయి నవ్వటం నాకు నచ్చలేదు, ఆ అమ్మాయిని అతగాడు అలా చూడటం నాకు నచ్చటం లేదు. పోనీ ఆ అమ్మాయి కాస్తంత చిరుకోపం ప్రదర్శించటమో, అసహనాన్ని వ్యక్తపరచటమో



చేసి వుంటే నాకు కొంత ఉపశమనంగా వుండేది. అదీ లేదు.

''మీ వారేం చేస్తుంటారు'' అమ్మాయిని అడిగేను.

ఆమె వివాహిత అనే విషయం అతడికి తెలియాలని నా తహతహ. చెప్పిందా అమ్మాయి.

''హైదరాబాదులోనేనా అండీ'' కల్పించుకున్నాడతగాడు. అవునన్నట్లు తలాడించిందామె.

నేను అనుకున్నది ఒకటయితే, జరుగుతున్నది ఇంకొకటి.

''హైదరాబాద్‌లో ఎక్కడ వుంటున్నారు'' అతడే అడిగేడు.

''వాసవీ నగర్''

నాలో అసహనం పెరిగిపోయింది. చిరాకు, కోపం. కాసేపు మౌనంగా కూర్చున్నాను. నోరయితే మూసుకున్నానుగాని మనసూ, కళ్లూ ఎలా మూయటం? నా వల్ల కాలేదు. ఆ ఇద్దర్నీ గమనించసాగేను.

రైలు వేగానికి గాలి విసురుగా వీయసాగింది. ఎగురుతున్న ముంగురుల్ని సవరించుకుంటున్నదామె. ఆ కదలికల్ని చూస్తూ తన్మయుడవుతున్నాడు అతగాడు. ఒకటీ రెండు సార్లు ఆ అమ్మాయి కూడా అతడ్ని ఓరకంట చూడటం నాకంట పడింది.

అసలు ఆడవాళ్లిలా ఆపాదమస్తకం బయటకు కనిపించేలా దుస్తులు వేసుకోవడం, భయమూ, బిడియమూ లేకుండా ఒంటరిగా ప్రయాణాలు చేయడం, కొత్త, పాత లేకుండా, కలుపుగోలుగా మసలుకొని, చనువు ఇవ్వటం... అందాలు కనువిందు చేస్తుంటే.. కళ్లు మూసుకుని కూర్చోవడం ఎవడికి సాధ్యం? కాస్తో కూస్తో వయసు మళ్లిన నాకే ఇలా వుంటే అతగాడికి, అలాంటి యువకులకు ఇంకెలా వుంటుందీ! ఆమె, తనకు తానుగా అతని వైపు చూడటమే నా, పార్టీ ఫిరాయింపునకు కారణం అనుకుంటా.


రైలు మిర్యాలగూడాలో ఆగినప్పుడు అతగాడు రైలు దిగేడు. మూడు నిమిషాల్లో మూడు ప్లేట్లు వడలు పట్టుకు వచ్చాడు. అతను ఒక ప్లేటుంచుకుని, నాకొకటి, ఆ అమ్మాయికి ఒకటి అందించాడు. వద్దని వారించాం ఇద్దరం. అయినా అతడు విన్లేదు.

''నేను ఒక్కడ్నే ఇన్ని ఎలా తినగలను? మీ కోసమే తెచ్చాను. తీసుకుని ప్రారంభించండి'' అంటూ నోటితో వడల్ని, కంటితో ఆమె అందాల్ని తినసాగేడు. నేనూ నా వాటా పూర్తి చేశాను. మా ఇద్దరికీ తన దగ్గరున్న చల్లటి నీళ్లని ఇచ్చింది ఆ అమ్మాయి.

గ్లాసు అందుకుంటూ ఆమె చేతిని స్పృశించాడతడు. గమనించిన నాలో అసహనం. కడుపులోకి కాస్తంత పదార్థం పడ్డాక, కళ్లు మూతలు పడసాగినై.

''కాసేపు నన్నలా కిటికీ పక్కన కూర్చోనిస్తారా'' అడిగేడు. వడలు తిన్న రుణం అలా తీర్చుకోక తప్పింది కాదు నాకు. ఇప్పుడు వాళ్లిద్దరూ ఎదురెదురుగా కూర్చున్నారు. అతగాడి చేతిలో వున్న వారపత్రికను అడిగి తీసుకున్నదా అమ్మాయి.

**పుస్తకం చూస్తున్న ఆమెనోసారి గమనించాను. చదువుతున్నట్లు నటిస్తున్నట్లనిపించింది. ఆమె మధ్య మధ్యన అతన్ని గమనించడం కూడా పసిగట్టేను. పైగా, పైట పక్కకు తప్పుకున్నా పట్టించుకోని ఆమె నిర్లక్ష్యం, నాకు కష్టంగా**



పుస్తకం ఆమెకి అందించాక సిగరెట్ వెలిగించుకున్నాడతడు. మధ్య మధ్యలో ఇద్దరి చూపులూ కలుసుకుంటున్నాయ్. పెదవులు విచ్చుకుంటున్నాయ్ కూడా.

''పిల్లలేం చదువుతున్నారమ్మా'' అడిగేను.

సిగ్గుపడింది ఆ అమ్మాయి. ''ఇంకా పిల్లల్లేరండీ'' అని నవ్వింది.

ఆమె పిల్లల తల్లి అయివుంటే, ఆ విషయం అతనువింటే బాగుంటుందన్న నా ఆలోచన ఆ రకంగా పరాజయం పాలయ్యింది.

హఠాత్తుగా నా దృష్టి అతని కాళ్లపైన పడింది. ఎలాగోలా తన కాళ్లని ఆమె కాళ్లకు తాకించాలని తాపత్రయపడుతున్నాడు. అవసరమయితే 'సారీ' వుంది. ఆ అవసరం రాకపోతే సరేసరి అన్నట్లుంది అతగాడి ధోరణి.

పుస్తకం చూస్తున్న ఆమెనోసారి గమనించాను. చదువుతున్నట్లు నటిస్తున్నట్లనిపించింది. ఆమె మధ్య మధ్యన అతన్ని గమనించడం కూడా పసిగట్టేను. పైగా, పైట పక్కకు తప్పుకున్నా పట్టించుకోని ఆమె నిర్లక్ష్యం, నాకు కష్టంగా తోచింది.

బలవంతాన కళ్లు మూసుకున్నాను. చేరగిలబడి కూర్చున్నాను. అదేదో ఊళ్లో క్రాసింగ్ కారణంగా రైలు ఆగిపోయింది. చాలామంది కిందకి దిగేరు. వీళ్లిద్దరూ మాత్రం రైల్లోనే కూర్చున్నారు. నాకూ దిగాలనిపించినా, ఆ ఇద్దర్నీ అలా ఒంటరిగా వదిలి వెళ్లేందుకు మనసు ఒప్పక, నిద్ర నటిస్తూ కూర్చున్నాను.

వాళ్లిద్దరి మధ్యా మాటలు మొదలైనై. ముందుగా రైళ్ల రాకపోకలు, ఆలస్యాలు, రైల్వేవారి అలసత్వాలు గురించి ప్రారంభమైంది వాళ్ల సంభాషణ. అంతవరకు నాకేం అభ్యంతరం కాలేదు కానీ అటు తర్వాత అతగాడు కొంచెం కొంచెంగా చనువు తీసుకోసాగేడు.

''నేనోసారి మీవార్ని కలుసుకోవాలి. ఆయన పనిచేసే కంపెనీ ప్రాడక్ట్ గురించి కొంత సమాచారం కావాలి నాకు'' అడిగాడు ఆమెను.

**పెనుమూక నాగేశ్వరరావు**

''వెల్‌కం...ఓసారి మా ఇంటికి రండి. పరిచయం చేస్తాను''

''ఏ టైంలో ఇంట్లో వుంటుంటారు''

''ఉదయం పది గంటలకు వెళ్తారు. మళ్లీ రాత్రి 8 గంటల తర్వాత వస్తారు'' చెప్పిందామె.

ఆయన ఇంట్లో ఏ సమయంలో వుంటాడని అతనడిగితే ఏ టైంలో వుండడో చెప్పిన ఆ అమ్మాయి సమయస్ఫూర్తికి ఆశ్చర్యం కొంత, అసహ్యం కొంత కలిగిన మాట నిజం.

రైలు కదిలింది. గంటసేపుగా బయట కూర్చుని కాలక్షేపం చేసిన ప్రయాణీకులంతా రైలెక్కేశారు. నేను నిద్ర నటిస్తూనే వున్నాను.

''మాష్టారూ...మాష్టారూ'' అతడు నన్ను తట్టి మరీ లేపేడు.

''మీరిలా పడుకోండి. నేనట్లా కూర్చుంటాలే'' అంటూ అవ్యాజమైన ప్రేమ కుమ్మరించాడు నాపైన. ఆ వంకతో ఆ అమ్మాయి పక్కకు చేరాలన్న అతగాడి ప్రణాళిక అర్థమైపోయింది నాకు. అలాగే పడుకున్నా నేను.

టాయ్‌లెట్‌కు వెళ్లాడు కాబోలు, మళ్లీ వచ్చి ఆమెకు కాస్తంత దూరంగా కూర్చున్నాడు. కళ్లు మూసుకుని పడుకోవటం ఇక నా వల్ల కాలేదు. అటు ఇటు పొర్లుతూ కాసేపు అవస్థ పడ్డాను. వాళ్లిద్దరూ కబుర్లు కొనసాగిస్తూనే వున్నారు. బలవంతాన కళ్లు మూసుకుని, చెవులు రెండూ వాళ్ల మాటలు వినేందుకు వీలుగా రిక్కించి మరీ పడుకున్నాను.

''మీవారు చాలా అదృష్టవంతులు'' మెల్లగా అన్నాడతను.

''ఏం''

''మీ అంత అందగత్తె భార్య కావటం కన్నా అదృష్టం ఏముంటుంది చెప్పండి.''

''మీరు ఆయనకంటే అదృష్టవంతులు కాకూడదా ఏం''

''అంటే''

''మీకు నాకంటే అందగత్తె భార్యగా రావచ్చుగా''

ఇక నిద్ర నటించటం నావల్ల కాలేదు. లేచి కూర్చున్నాను. నాలో ఏదో చెప్పలేని అసహనం, అశాంతి, కోపం..వగైరా..వగైరా..

ఆ ఇద్దరూ దాదాపు ఒకరికి ఒకరు తగుల్తూనే కూర్చున్నారు. ఇద్దర్లో ఎవరికీ ఎలాంటి బెరుకూ లేదు. నేను కళ్లు తెరవడం వాళ్లకి కంటక ప్రాయమైనట్లుంది. కాస్తంత సర్దుకుని కూర్చున్నట్లు నటించారు.

ఆమె చేతిలో వున్న వారపత్రిక అడిగి తీసుకున్నాను. వాళ్ల మాటల్తో సంబంధం లేనట్లూ, పుస్తకంలో నిమగ్నమైనట్లూ నేను నటించక తప్పలేదు.

వాళ్లిద్దరి సంభాషణ ఇంతకుముందులా కాకుండా కాస్తంత లోగొంతుకతో సాగుతున్నది.

మొదటిసారి చూడంగానే ఆ అమ్మాయి అందం నన్ను సమ్మోహితుడ్ని చేసింది. అదే అందం ఇప్పుడెందుకో వెగటుగా తోచింది. ఇద్దరూ మరింత దగ్గరగా జరిగారు.

ఇంటి అడ్రస్ అడిగినట్లున్నాడు. చెప్తున్నదామె. ఇంటి నంబరు, వీధి నంబరు, ఆమె చెప్పే మిగిలిన గుర్తులు నాక్కూడా స్పష్టంగానే వినపడినై.

అతడు మరో సిగిరెట్ వెలిగించాడు. ఆమె ఇబ్బందిగా చూసింది. వెంటనే కిటికీలోకుండా బయటకు విసిరేసేడు. అతని స్పందనకు నవ్వొచ్చింది నాకు. లేచి టాయ్‌లెట్‌లోకి వెళ్లాను. ఆమె అతనికి చెప్పిన గుర్తులు, గొందులు, సందులు, సంఖ్యలు..అన్నీ ఓ సిగిరెట్ పెట్టిముక్కపైన వ్రాసుకుని జేబులో పెట్టుకున్నాను.

రైలు గమ్యస్థానం చేరుకోబోతున్నది. ఉన్నది కొద్దిమందే అయినా లేచి గేటు దగ్గరకు వెళ్లి నిలబడ్డారు. నేను సూట్‌కేస్ అందుకున్నాను. వారిద్దరూ ఎవరి లగేజ్ వారు చేత పుచ్చుకుని నిలబడ్డారు. అతను ఆమె చెవిలో ఏదో గుసగుసలాడేడు. కిసుక్కున నవ్విందామె.

''అయితే ఎల్లుండి మార్నింగ్ వస్తాను'' చెప్పేడతను.

''మీ కోసం ఎదురు చూస్తుంటాను'' అన్నదా అమ్మాయ్.

ఇకవాళ్ల వంక చూడకుండా ఆగిన రైల్లోంచి దిగి ఆటోలో ఇంటికి చేరుకున్నాను.

ఆ రాత్రంతా ఆ ఇద్దరి గురించే ఆలోచన. ఆడవాళ్లలో ఇంతటి బరితెగింపుని జీర్ణం చేసుకోలేకపోయాన్నేను. అందులోనూ పెళ్లయిన ఆడమనిషి, పరాయి మగాడితో అంత కొద్ది సమయంలోనే అంతగా చనువు పెంచుకోవటం..ఇంటికి ఆహ్వానించడం..నా మనసుకి రుచించలేదు. ఎలాగయినా సరే ఎల్లుండి అతను వెళ్తానన్న సమయానికి నేనూ ఆ ఇంటికి వెళ్లాలని నిర్ణయించుకున్నాను. అప్పుడుగాని నా మనసుకు ప్రశాంతత దొరకలేదు.

రాత్రికి భోజనం పూర్తి చేసి నిద్రపోయాను నిశ్చింతగా.

★★★

వ్రాసుకున్న అడ్రస్ ప్రకారం వాళ్ల ఇల్లు కనుక్కోవడం పెద్ద కష్టం కాలేదు. తలుపు మూసి వున్నది. కాలింగ్ బెల్ నొక్కేను. ఓ నిమిషానికి ఆమే వచ్చి తలుపు తీసింది.

చూడగానే నన్ను గుర్తు పట్టింది. చిరునవ్వుతో ఆహ్వానించింది.

''ఏమండీ రైలు బాబాయ్‌గారొచ్చారు'' బిగ్గరగా చెప్పింది.

లోపల్నుంచి వచ్చాడతను.

అత్యంత ఆశ్చర్యపోయాను. అతను...అతనే...

పరిస్థితులు అనుకూలంగా వున్నప్పుడు ప్రయాణాల్లో అలా నాటకం ఆడటం, నాలాంటి వార్ని ఉడికించి, ప్రతిస్పందన ఎలా వుంటుందో గమనించటం వారిద్దరికీ సరదాట. ఇలా నాటకం ఆడటం వారికి అయిదోసారట. కావాలని ఇల్లు వెతుక్కుంటూ వచ్చిన వాళ్లల్లో నేను మూడోవాడ్నట.

వాళ్ల సరదాని సవివరంగా వినిపించారు ఆ దంపతులు. ఆ పూట నేను వారి అతిథినైపోయాను. ఆత్మీయంగా అందించిన వారి ఆతిథ్యాన్ని అందుకుని వారిరువుర్నీ మనస్ఫూర్తిగా ఆశీర్వదించాను. ఇంకా పిల్లలు కలగని వారికి, ఈ సరదా ఓ రకంగా మానసిక ఆహ్లాదానికి తోడ్పడుతున్నట్లుగా కూడా చెప్పేరు వారు.

అంతేకాదు..అలా నాటకం ఆడిన వారం వరకూ వాళ్ల శృంగారపర్వం ఎప్పటికంటే తృప్తికరంగా, ఆసక్తికరంగా సాగుతుందని అతడు చెప్పిన మాటలు మనసు చేసే వింత విన్యాసాలకు దర్పణమనిపించాయి.

దొంగతనం చేయటం ద్వారా ఉద్రేకం పొందే వాళ్లుంటారట. దీనిని క్లెప్టోలాగ్నియా అంటారట. ఈ విషయం ఈ మధ్యనే ఓ పుస్తకంలో చదివేను.

మరి ఈ జంట పొందుతున్న ఆనందానికి పేరేంటో! ఏదిఏమైనా 'మనసు చూడతరమా' ఆ ఆలోచన్లతోనే ఇంటికి చేరేను. ★

## A జోక్స్

### భయం లేదు

కొత్తగా చేరిన పని పిల్లకి తన భర్త దగ్గర ఎలా ప్రవర్తించాలో హితబోధ చేస్తోంది సుజాత-''నేను ఊరికెళ్లినప్పుడు ఆయనతో పిచ్చిపిచ్చి వేషాలు వెయ్యకూడదు. ఒక వేళ వేశావో ఇంతకు ముందు పని మనుషులకు పట్టిన గతే నీకూ పడుతుంది''

''మీరేమీ భయపడకండమ్మా! నాకు ఆపరేషన్ అయిపోయింది'' అభయమిచ్చింది పనిమనిషి.

**-చందూవంశీ(ప్రొద్దుటూరు)**

★★★

### తెలిసింది!

సుభాష్ తనతో బాగా ఫ్రెండ్లీగా వుండే సుకన్యను అడిగాడు-'' నీ కుటుంబ విషయాల్లో జోక్యం చేసుకుంటున్నాననుకోకపోతే నిన్నో విషయం అడగనా?''

''పర్వాలేదు అడుగు'' అంది సుకన్య.

''నీవు నీ భర్త నుంచి విడాకులు తీసుకుంటున్నావని విన్నాను. నిజమేనా?''

''నిజమే!''

''ఎందుకు?''

''నా భర్త నాకు సుఖాన్ని ఇవ్వలేకపోతున్నాడు'

'' పెళ్లయి పది సంవత్సరాలవుతోంది. మరి ఇంతకాలానికా నీకా సంగతి తెలిసింది?''

''మొన్న మా బావ వచ్చి వారం రోజులు మా యింట్లోనే గడిపెళ్లాడ్లే''

**-గుత్తుల శ్రీనివాస రావు (దొంతికుర్రు)**